# 2024 25 డిస్ట్రిక్ట్ 320A కాబోయే సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ మక్తల్ భీమా క్లబ్ సందర్శన



మక్తల్ ఏప్రిల్ 05 వాయిస్ టుడే ప్రతినిధిబీ : లయన్స్ క్లబ్ మక్తల్ బీమా సందర్శించిన లయన్ సురేష్ జిగ్నాని డిస్టిక్ జీఎల్టి కోఆర్డినేటర్ గారు, 24-25 లయన్ స్టిక్ ఇయర్ కు సంబంధించి నూతన గవర్నర్ ఎన్నికల్లో భాగంగా తన అభ్యర్థిత్వాన్ని బలపరచాల్సిందిగా లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా సీనియర్ సభ్యులను అభ్యర్థించడం జరిగింది, డిస్టిక్320%ూ% లో అత్యంత సీనియర్ క్లబ్ మక్తల్ భీమా ఎన్నో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ జిల్లాలోనే ఉత్తమ సేవా క్లబ్ గా పేరు రావడం అభినందనీయమని లయన్ జిజ్ఞాని గారు ప్రశించడం జరిగింది, మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ వాకిటి శ్రీహరి గారు లయన్స్ క్లబ్ మక్తల్ బీమా పూర్వపు అధ్యక్షునిగా ఉండడం సీనియర్ సభ్యునిగా ఆయన ఎన్నో సేవలను మక్తల్ బీమాకు అందించడం పట్ల ప్రత్యేకంగా కలుసుకొని వారిని గౌరవప్రదంగా సన్మానించడం జరిగింది, డిస్టిక్320%ూ% గవర్నర్ గా ఎన్నిక చేయబోతున్న లయన్ సురేష్ జిజ్ఞాని గారిని ఎమ్మెల్యే గారు సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో లయన్ బి.అంబాదాస్ రావు అధ్యక్షులు, లయన్ ఏ రవికుమార్ డిస్టిక్ క్యాబినెట్ అడిషనల్ ట్రెజరర్, లయన్ డాక్టర్ శ్రీరామ్ జీఎల్టి కోఆర్డినేటర్, లయన్ టీ నాగరాజు రీజన్ సెక్రెటరీ కావలితయప్ప , లయన్ ఆడం సత్యనారాయణ ,లయన్ పృథ్వీరాజ్, లయన్ అడ్వకేట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డిబ్యూరో ఏప్రిల్ 5 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లాలోఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ జితేష్ పటేల్ నివాళులు అర్పించారు. అనంతమైన మాట్లాడుతూఅణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహానీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.వేడుకలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశ మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం కోసం కృషి చేశారని కొనియాడారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పోరాటం చేశాడని తెలిపారు. భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిని రజిత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు, నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, అధికారులు వెంకట్ రెడ్డి, దేవేందర్, నాగరాజు, కిష్టయ్య, శివకుమార్ పాల్గొన్నారు

## నేడు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ రైతు దీక్షలు



హైదరాబాద్, ఏప్రిల్ 5 : రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో శనివారం బీఆర్ఎస్ రైతుదీక్షలు చేపట్టనున్నది. ఉదయం 11 గంటల నుంచి ఇవి ప్రారంభ మవుతాయి. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తూ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు, పార్టీ శ్రేణులు ఈ దీక్షల్లో పాల్గొంటారు. "అసెంబ్లీ ఎన్నికల్లో రైతుభరోసా పేరిట కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్కహామీని నిలబెట్టుకోలేదు. కాంగ్రెస్ అధికారంలోకొచ్చి 4 నెలలు అవుతున్నా హామీలను అమలు చేయకపోగా, రైతులను ఇష్టారీతిగా అవమానాలకు గురిచేస్తున్నది. రైతుబంధు విడుదలలో జాప్యం, కరెంట్‌కోతలు, ధాన్యానికి రూ. 500 బోనస్ హామీ ఇచ్చి నిలబెట్టుకోకపోవటమే కాకుండా కాంగ్రెస్ అనాలోచిత చర్యలతో 209 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు" అని బీఆర్ఎస్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ అన్ని జిల్లా ల్లో రైతు దీక్షలు చేయనున్నది. సిరిసిల్లలో కేటీఆర్, సంగారెడ్డిలో హరీశ్‌రావు, సూర్యాపేటలో జగదీశ్‌రెడ్డి, పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్‌రావు సహా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు రైతుదీక్షలు చేపట్టనున్నారు.

# నమ్మి ఓటేస్తే నిండా ముంచిండ్రు

**రేవంత్‌కు రాజకీయ వలసపైనే శ్రద్ధ**

**రైతులను గాలికొదిలేసి రాజకీయాలు**

**రుణమాఫీ, తులం బంగారం ఎక్కడ? : హరీశ్‌రావు**


**కాంగ్రెస్‌ను ప్రజలెవరూ నమ్మతలేరు**

**బీజేపీ పాలనలో పెరిగిన పేదరికం**

**ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నాలుగు డీఏలు చెల్లించాలి**

**ప్రభుత్వానివి కోడ్ రాజకీయాలు**

**మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ సన్నాహక సమావేశాల్లో మాజీ మంత్రి హరీశ్‌రావు**



సిద్దిపేట/ గజ్వేల్, ఏప్రిల్ 5: నమ్మి ఓటేసిన ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని పేర్కొన్నారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల పంట రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ మాట నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. శుక్రవారం మెదక్ జిల్లా పాపన్నపేట, శంకరంపేట మండలకేంద్రాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ సన్నాహక సమావేశాల్లో మెదక్ ఎంపీ అభ్యర్థి పీ వెంకట్రామిరెడ్డి, పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి హరీశ్‌రావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు అది చేస్తాం, ఇది చేస్తామని ఇష్టం వచ్చినట్టు హామీలు ఇచ్చిన కోతలరాయుడు రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి క్వింటాల్‌ను రూ.2,500 కొంటామని చెప్పి ఆ ఊసే మరిచారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సీఎం వ్యవసాయం మీద కాకుండా రాజకీయ వలసలపై దృష్టిసారించారని ఆరోపించారు. హామీలను అమలుచేయని కాంగ్రెస్‌కు రానున్న ఎన్నికల్లో ప్రజలు సురుకు పెట్టాలని కోరారు. రైతుబంధు కింద పెంచుతామని చెప్పిన రూ.15 వేలు ఏమయ్యాయని నిలదీశారు. రైతులకు కేసీఆర్ ప్రథమ ప్రాధాన్యం ఇస్తే, రేవంత్ మాత్రం వారిని చివరన పడేశారని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రైతులకు కరెంటు, నీళ్లు పుష్కలంగా అందాయని, రైతుబంధు, రైతుబీమాతో చేయూత లభించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కోతలు మొదలయ్యాయని, తాను మాట్లాడుతుండగా కరెంట్ పోవడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

### ఉపాధ్యాయులనూ మోసగించారు

అధికారంలోకి వచ్చాక ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను చెల్లిస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని, ఈ నాలుగు నెలల కాలంలో మరో డీఏ పెండింగ్ పడిందని మొత్తం నాలుగు డీఏలను చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మార్చి 31న చాలా మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారని వారికి ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకుండా మూడేండ్లపాటు బాండ్లు ఇస్తామని లీకులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులపై ఏసీబీతో దాడులుచేయిస్తున్నదని ఆరోపించారు.

### ముస్లింలకు అన్యాయం

ఒక్క ముస్లింకు కూడా మంత్రి పదవి ఇవ్వకుండా కాంగ్రెస్ వారిని మోసం చేసిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ముస్లింలు లేకుం డా ప్రభుత్వం ఉండదనే ఆనవాయితీకి కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడిందని మండిపడ్డారు. పదేండ్లలో రంజాన్ మాసం లో గిఫ్ట్‌ల పంపిణీ ఎప్పుడూ ఆగలేదని, కానీ ఈసారి ప్రభుత్వం చేతకాక ఇవ్వలేదని విమర్శించారు. సమావేశంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మెదక్ ఎంపీ అభ్యర్థి వెంక్రటామిరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ పాలనలో పేదరికం.. నిరుద్యోగం

పదేండ్ల బీజేపీ పాలనలో పేదరికం, నిరుద్యోగం పెరిగిందని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు భారీగా పెరిగాయని హరీశ్‌రావు ఆరోపించారు. రాముడి పేరుతో బీజేపీ రాజకీయం చేస్తున్నదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఎలక్షన్ కోడ్ రాజకీయాలు, బీజేపీ ఈడీ రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు.

### కాంగ్రెస్ మెడలు వంచాలంటే బీఆర్ఎస్ గెలవాలి

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో తాము ప్రభుత్వాన్ని నిలదీసి దాని మెడలు వంచాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని హరీశ్‌రావు కోరారు. పార్లమెంటు ఎన్నికలు, జీహెచ్ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కారునే గెలిపించాలని పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డి మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని మోసం చేశారని, అకచెల్లెళ్లు కారు మీద ఓటు గుద్దితే రేవంత్ గూబ గుయ్యిమనాలని పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని చెప్పి ఎగ్గొట్టారని, వచ్చే లక్ష కూడా రావడం లేదని తెలిపారు. నిరుద్యోగులకు రూ.4 వేలు ఇస్తామని చెప్పి, ఇప్పుడేమో ఆ హామీ ఇవ్వలేదని డిప్యూటీ సీఎం అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధం చెప్పారని మండిపడ్డారు. ఆడపిల్లలకు ఇస్తామన్న స్కూటీని కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు.



## ఘనంగా పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 5 2024 (వాయిస్ టుడే) : కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమం గడ్డం వినోద్ వెంకట్ స్వామి ఆదేశానుసారం ముచ్చర్ల మల్లయ్య(పట్టణ అధ్యక్షుడు) ఆధ్వర్యంలో 'కేక్ కట్' చేసి ఘనంగా చేయడం జరిగింది .ఈ సందర్భంగా స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను, ఆత్మ గౌరవంగా బతుకుతూ, ప్రజలలో చైతన్యం కలిగించారు. అలాగే వారు ఉన్నతమైన పదవులలో ఉన్నప్పుడు దేశం కోసం ప్రజనికానికి చేసిన సేవలను అందరూ గుర్తు చేసుకున్నారు. వారి అడుగుజాడల్లో స్ఫూర్తి దాయకంగా నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు చిలుముల శంకర్ (PCC మెంబర్), మల్లారపు చినరాజం(ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్), నాతరి స్వామి(TPCC రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్) రొడ్డ శారద (రాష్ట్ర మహిళా కార్యదర్శి), జమ్మికుంట విజయ్ (రాష్ట్ర SC సెల్ కార్యదర్శి), బండి రాము (కాంగ్రెస్ సేవాదళ్ మాజీ జిల్లా అధ్యక్షుడు), ఆదర్శ వర్ధన్ (NSUI జిల్లా అధ్యక్షుడు), వినేష్ సొదాయ్ (NSUI జిల్లా కార్యదర్శి) లెంకల శ్రీనివాస్ (పట్టణ ఉపాధ్యక్షులు), మాజీ కౌన్సిలర్స్, ఎస్సీ సెల్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, సీనియర్ నాయకులు, మైనార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ క్రియశిల సభ్యత్వానికి రాజీనామా చేసిన శనిగరపు శ్రావణ్



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 5 2024 (వాయిస్ టుడే) : శనిగారపు శ్రావణ్ 2016 నుండి బీజేపీ లో సాధారణ కార్యకర్తగా పార్టీ కి సేవ చెయ్యడం పార్టీ ఇచ్చిన బాధ్యతలు బెల్లంపల్లి పట్టణ కన్వీనర్, పట్టణ ప్రధాన కార్యదర్శి గా పనిచయ్యడం జరిగింది. కొందరి స్వార్థ రాజకీయాల ప్రయోజనాల కోసం పార్టీ నీ వాడుకోవటం, వ్యక్తి పరంగా జిల్లా మొత్తం అనుకూలమైన వారికి పార్టీలో బాధ్యతలు ఇవ్వడం, జిల్లా అధ్యక్షులు ఒంటెద్దు పోగడలు, దళిత నియోజకవర్గం లో అగ్ర కులస్థుల పెత్తనం, జిల్లా అధ్యక్షులు గా వుండి గ్రూపులను ప్రోత్సహించడం, మంచిర్యాల లో పార్టీ నీ విస్తరించుకోని బెల్లంపల్లి లో పార్టీ ఉనికి లేకుండా చేస్తున్న నాయకుల వల్ల సాధారణ బీజేపీ కార్యకర్త లకు విలువలు లేకుండా పోవడం జరుగుతున్నాయి.కొందరు బైటికి చెప్పుకోలేక పార్టీకి ద్రోహం చెయ్యలేక ఇంట్లోనే ఉండి పోతున్నారు.మింగలేక కక్కలేక వుండడం వల్ల బీజేపీ పార్టీకి ఎలాంటి ప్రయోజనం లేదని నా యొక్క బీజేపీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని శనిగరపు శ్రావణ్ తెలిపారు..

## కాసిపేట అటవీ ప్రాంతంలో మంటలు చెలరేగాయి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 5 2024 (వాయిస్ టుడే) : కాసిపేట మండలం కోనూరు గ్రామపంచాయతీ పరిధిలోని శ్మశాన వాటిక సమీపంలోని ఫారెస్ట్లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. విషయం తెలిసిన వెంటనే ఫారెస్ట్ శాఖ సిబ్బంది 2 బృందాలుగా వెళ్లి సుమారు 4గంటల పాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో అడవిలో నిప్పు ఆధారిత వస్తువులు వాడకూడదని ప్రజలకు అవగాహన కల్పించినట్లు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ తెలిపారు.

## మతిస్థిమితం కోల్పోయి బావిలో పడి వ్యక్తి మృతి

చేవెళ్ల.. ఏప్రిల్ 5(వాయిస్ టుడే) శంకర్ పల్లి మండలం మాసాని గూడ గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందిన సంఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాసాని గూడ గ్రామానికి చెందిన దేవర రాములు (35) వివాహం జరిగి ఇద్దరు పిల్లల సంతానం, వ్యవసాయం చేసుకొని జీవనం కొనసాగించేవారు.గత కొద్ది కాలంగా అతనికి అమ్మవారు వ్యాధి సోకడంతో వ్యాధితో బాధపడుతున్నాడు. రెండు రోజుల క్రితం రాములుకు తీవ్రమైన జ్వరం రాగా రాములు ఇంటి వద్ద ఉంటూ పిచ్చి పిచ్చిగా మతిస్థిమితం కోల్పోయిన విధంగా ప్రవర్తిస్తున్నాడు. మధ్య రాత్రి 2 గంటల సమయంలో తన మీద బల్లి పడింది అని పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తూ స్నానం చేసి వస్తాను అని బయటకు వెళ్లిన రాములు తన పొలం వద్ద ఉన్న బావిలో దూకి ఈత రాని కారణంగా నీటిలో మునిగి చనిపోయాడు. ఉదయం రాములు కనిపించకపోవడంతో అతని ఆచూకీ గురించి వెతుకుతున్న కుటుంబ సభ్యులకు ఉదయం 7 గంటలకు బావిలో చనిపోయి కనిపించినాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు శంకర్ పల్లి ఇన్స్పెక్టర్ హబీబుల్లాఖాన్ తెలిపినారు.

## ఘనంగాబాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎస్పీ సింధు శర్మ



కామారెడ్డిబ్యూరో ఏప్రిల్5 (వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎస్పీ సింధు శర్మ ఆయన ఫోటోకు నివాళులు అర్పించారు.భారతీయ సమాజానికి బాబూ జగ్జీవన్ రామ్ గారు చేసిన సేవలు మరువలేనివి అని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడు,మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సమ సమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేసిన కృషీవలుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.స్వాతంత్ర్య భారతదేశ పునర్నిర్మాణంలో తనదైన శైలిలో ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు.సమాజ అభివృద్ధికి అవిశ్రాంతంగా ఆయన చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు ఎస్సైలు, డిపిఓ సిబ్బంది మరియు సిబ్బంది పాల్గొన్నారు.